### చంద్రబాబు మాటలకే

# పరిమితం

- హామీల అమలుకు ప్రజలే నడుంబిగించాలి
- ప్రభుత్వ మెడలు వంచేందుకు సిద్ధమవ్వండి
- కూటమి ప్రభుత్వంపై అనంత వెంకటరామిరెడ్డి మండిపాటు

**అనంతపురం బ్యూరో నవంబర్ 28 : నవభూమి** "రాష్ట్ర విభజన తర్వాత 2014లో అధికారంలోకి వచ్చిన చంద్రబాబు విభజన సాకు చూపి అప్పట్లో ఇచ్చిన హామీలను విస్మరించారు. నేడు సూపర్ సిక్స్ అని చెప్పి అప్పుల పేరుతో హామీలు అమలు చేయడం లేదు. వాస్తవానికి గత ఎన్నికల సమయంలో రాష్ట్రంలో రూ. 14 లక్షల కోట్లు అప్పులున్నాయని ప్రచారం చేశారు. తీరా మొన్న బడ్జెట్‌లో రూ. 6.50 లక్షలు అప్పు ఉన్నట్లు చూపించారు. ఎన్నికల ప్రచారంలో రూ. 14 లక్షల కోట్లు ఏపీ అప్పులున్నాయని చెబుతూనే సూపర్ సిక్స్ హామీలు అమలు చేస్తామని చంద్రబాబు చెప్పలేదా? ఈ ప్రభుత్వం మాటల ప్రభుత్వం. చంద్రబాబు మాటలకే పరిమితం అవుతున్నారు. కూటమి ప్రభుత్వం మెడలు వంచి హామీలను అమలు చేసేలా చేయాల్సిన బాధ్యత ప్రజలపైనే ఉంది" అని వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి అన్నారు. గురువారం వైసీపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. హామీలు ఇవ్వడం..అధికారంలోకి వచ్చాక కాలం వెళ్లదీయడం చంద్రబాబుకు అలవాటేనని దుయ్యబట్టారు. కూటమి ప్రభుత్వానికి ఆరు నెలల హనీమూన్ పిరియడ్ ముగిసిందని, ఇచ్చిన హామీలను అమలు చేయాలని తెలిపారు. వైసీపీ ప్రభుత్వంలో సంక్షేమ పథకాలను తేదీలతో సహా ప్రకటించి సంక్షేమ క్యాలెండర్ విడుదల చేసేవాళ్లమని గుర్తు చేశారు.రైతుల పరిస్థితి అగమ్యగోచరం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో విత్తనం నుంచి విక్రయం వరకు అన్నదాతలకు తోడుగా నిలిచామని అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. కానీ నేడు చంద్రబాబు పాలనలో రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారిందన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ఇప్పటికే ఖరీఫ్ సీజన్ ముగిసిందన్నారు. అతివృష్టి, అనావృష్టితో ఖరీఫ్‌లో సాగు చేసిన పంటలన్నీ తీవ్రంగా దెబ్బతిన్నాయని, కనీస దిగుబడులు రాని పరిస్థితి వచ్చిందన్నారు. జగన్ సీఎంగా ఉన్న సమయంలో ఇలాంటి పరిస్థితులు వస్తే ఇన్‌పుట్ సబ్సిడీ, బీమా అందచేవాళ్లమని గుర్తు చేశారు. నేడు చంద్రబాబు ప్రభుత్వం మాటలకే పరిమితం అవుతోందని మండిపడ్డారు. జిల్లాలో వాస్తవ పరిస్థితులకు భిన్నంగా అధికార యంత్రాంగం నివేదికలు పంపుతోందని విమర్శించారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో 63 మండలాలు ఉంటే ఈ ఏడాది 17 మండలాలను మాత్రమే కరువు జాబితాలో చేర్చడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయారని తెలిపారు. అనంతపురం జిల్లాలోని ఏడు మండలాల్లో రూ. 17.60 కోట్లు, సత్యసాయి జిల్లాలోని 10 మండలాల్లో రూ. 24 కోట్ల నుంచి రూ. 25 కోట్ల వరకు నష్టం వాటిల్లినట్లు రిపోర్ట్‌లు పంపడం ఏంటని ప్రశ్నించారు. అన్నదాతా సుఖీభవ



ఏదీ? వైసీపీ ప్రభుత్వంలో రైతుకు పెట్టుబడి సాయంగా ఏటా రూ. 13500 మూడు విడతల్లో అందజేసినట్లు అనంత తెలిపారు. ఐదేళ్ల వ్యవధిలో అనంతపురం జిల్లాలో ఏకంగా రూ. 1900 కోట్లు అందించామన్నారు. ఎన్నికల సమయంలో పెట్టుబడి సాయంగా రూ. 20 వేలు ఇస్తామని చెప్పిన చంద్రబాబు.. ఆరు నెలలు కావస్తున్నా ఆ ఊసు ఎత్తడం లేదన్నారు. కేవలం జగన్నామస్మరణ చేయడానికి కూటమి నేతలు పరిమితం అవుతున్నారని మండిపడ్డారు. రైతు భరోసా పథకం పేరును అన్నదాతా సుఖీభవగా మార్చుకున్నారని, కానీ వాళ్లు మాత్రం అధికారంలోకి వచ్చి సుఖంగా ఉన్నారని ఎద్దేవా చేశారు.మద్దతు ధర లేక రైతుకు అన్యాయం ఖరీఫ్‌లో పండిన అరకొర పంటలకు కూడా మద్దతు ధర లభించని పరిస్థితి ఉందని అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. వరి, వేరుశనగను కల్లాల్లో వేసుకుని దిక్కుతోచని స్థితిలో రైతాంగం ఉందన్నారు. వాతావరణ పరిస్థితుల కారణంగా పంటకు మొలకలు కూడా వస్తున్నాయన్నారు. వ్యాపారులు, మిల్లర్లపై నియంత్రణ లేదని విమర్శించారు. ధరలను వ్యాపారులే నిర్ణయించే పరిస్థితి నెలకొందని తెలిపారు. పంటలకు మద్దతు ధర అని ఆర్భాటంగా ప్రకటించినా అందుకు తగ్గట్టు రైతుకు న్యాయం జరగడం లేదని చెప్పారు. వరి సాధారణ రకం క్వింటాల్ మద్దతు ధర రూ. 2300, ఏ గ్రేడ్ రకం రూ. 2320 అని ప్రకటించినా ఎక్కడా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయలేదన్నారు. ఫలితంగా రూ. 1950 నుంచి రూ. 2050కే అమ్ముకుంటున్న పరిస్థితి ఉందన్నారు. మొక్కజొన్న మద్దతు ధర రూ. 2225 అని ప్రకటించినా తక్కువకే అమ్ముకోవాల్సి వస్తోందన్నారు. అదే గత ఏడాది మొక్కజొన్న క్వింటాల్ ధర రూ. 3 వేలు పలికిందని గుర్తు చేశారు. ఇక వేరుశనగ సాగు చేసిన రైతుల పరిస్థితి దయనీయంగా ఉందన్నారు. క్వింటాల్‌కు మద్దతు ధర రూ. 6783 ప్రకటించినా బస్తా కేవలం రూ. 1800కే అమ్ముకుంటున్నారని తెలిపారు.









### మహాత్మా జ్యోతిబా పూలే సూచించిన మార్గంలో

# చంద్రబాబు పాలన

- పూలే వర్ధంతి కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్
- పూలే బడుగు,బలహీనవర్గాల అభ్యున్నతికోసం పోరాడారు:ఎమ్మెల్యే
- స్త్రీలకు సమాన హక్కుల, విద్య ఉండాలని పరితపించారు



**అనంతపురం బ్యూరో నవంబర్ 28 : నవభూమి** మహాత్మా జ్యోతిబా పూలే సూచించిన మార్గంలోనే ముఖ్యమంత్రి చంద్రబాబు పాలన సాగుతోందని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. పూలే 132వ వర్ధంతి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. జడ్పీ కార్యాలయ ఆవరణంలో ఉన్న పూలే విగ్రహానికి మంత్రి పయ్యావుల కేశవ్, ప్రభుత్వ విప్ కాల్వ శ్రీనివాసులు, సింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ, జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్, ఆర్టీసీ రీజనల్ చైర్మన్ పూల నాగరాజుతో కలిసి ఆయన నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని ప్రభుత్వాధికారులు, ప్రజాప్రతినిధులు, టీడీపీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ సమాజంలో కుల, లింగ వివక్షతకు తావు లేకుండా అన్ని వర్గాలకు విద్య అందాలని, విద్య ద్వారానే బలహీన వర్గాలు సామాజికంగా ఆర్థికంగా అభివృద్ధి చెందుతాయని పూలే భావించారన్నారు. మహిళలు చదువుకుంటేనే అసమానతలు తొలగిపోతాయని భావించి మొదట తన భార్య సావిత్రీబాయిని విద్యావంతురాలిని చేసిన గొప్ప ఆచరణ వాది అని కొనియాడారు. పూలే ఆశయాలకు అనుగుణంగా ప్రభుత్వం బడుగు బలహీన వర్గాలకు అభ్యున్నతికి కృషి చేస్తోందన్నారు. పూలే స్ఫూర్తిగా కూటమి ప్రభుత్వ పాలన సాగుతోందని దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు.

## బాల్య వివాహాలు అరికట్టేందుకు ముందుకు రావాలి



# కొక్కిరాయిలంకలో వైసీపీ నేత భూ అక్రమ దందా?

### నా భూమి నాకు ఇప్పించి పుణ్యం కట్టుకోండి మహాప్రభూ..

### కామేష్ అనే వ్యక్తితో పాటు గ్రామ కొంతమంది పెద్దల పాత్ర ఉంది

### ఏలూరులో రిజిస్ట్రేషన్ చేయించకుండా విజయవాడలో చేయించవలసిన అవసరం ఏముంది





**దెందులూరు నవంబర్ 28 నవభూమి** వైసిపి భూ కబ్జాదారులు అధికారులతో కొమ్మక్కై కొంతమంది గ్రామ పెద్దలను కలుపుకుని తనకు పక్క రికార్డు లు ఉన్న భూమిని ఆక్రమించాలని కొక్కిరాయిలంక గ్రామ రైతు దంతులూరి ఆనందరాజు మీడియా ముందు ఆవేదన వ్యక్తం చేశారు.దెందులూరం నియోజకవర్గంలోని ఏలూరు రూరల్ మండలం కొక్కిరాయిలంక గ్రామంలో ని దంతులూరి ఆనందరాజు 1991 నుండి 2016 వరకు పోరాటం చేయగా సుప్రీం కోర్టు తనకు 22 ఎకరాల 72 సెంటర్లకు 21ఎకరాల 7 సెంట్లు స్వాదీనం చేశారన్నారు.కాని కొలిక్కిరాయి గ్రామానికి చెందిన కామేష్ కొంత మంది పెద్దలు అక్రమంగా ఇరు వర్గాలు లేకుండా అధికారులు సర్వే అధికారులు తమ భూమిని కొలిసి తన 22 ఎకరాల 72 సెంట్లకు గాను 18 ఎకరాల 90 సెంట్లు చూపించారని మిగిలిన భూమిని కబ్జా చేశారని అన్నారు. ఎలాంటి అన్యాయం జరగకపోతే అక్రమంగా జరగకపోతే వాళ్లు ఏలూరు రూరల్ మండలానికి సంబంధించిన రిజిస్ట్రేషన్లు అక్కడ చేయకుండా విజయవాడ లో రిజిస్ట్రేషన్ చేయించవల్సిన అవసరం ఎంటో తెలపాలని అన్నారు.ఈ విషయం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని కలిసి ఫిర్యాదు చేస్తామని అన్నారు.

## ఘనంగా జ్యోతిరావు పూలే వర్ధంతి నివాళి అర్పించిన నాయకులు

**ఉప్పలగుప్తం (నవభూమి)** అమలాపురం నియోజకవర్గం ఉప్పలగుప్తం మండలం లో మహాత్మ జ్యోతిరావు పూలే 143 వర్ధంతి సందర్భంగా పూలే గారికి ఘనంగా నివాళులు అర్పించడం జరిగినది బడుగు బలహీన వర్గాల కోసం తన జీవితాన్ని తన కుటుంబాన్ని త్యాగం చేసిన గొప్ప మానవతావాది సంఘసంస్కర్త విద్యతోనే అభివృద్ధి చెందుతాది అని గుర్తించి 150 సంవత్సరాలు క్రితమే మహిళలకు స్కూలు స్థాపించిన జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే వారి సేవలను కొనియాడుతూ నివాళులు అర్పించడం జరిగినది. మండల శెట్టిబలిజ అధ్యక్షులు విత్తనాల సత్యనారాయణ.గుత్తుల నాగేశ్వరరావు గుత్తుల శ్రీను. యనమదల పల్లం రాజు గుత్తుల బాబ్జి చప్పిడి దుర్గారావు. చప్పిడి కిరణ్.వాసంశెట్టి శ్రీనివాసరావు. చప్పిడి నాగేశ్వరరావు . కొప్పిశెట్టి వెంకటేశ్వరరావు గుత్తుల సూర్య. కట్ట బాబి.రాయుడు సత్యనారాయణ. బొంతు రామ్మోహన్ రావు గుత్తుల సత్యనారాయణ శ్రీలం సత్తిరెడ్డి ఆ మహనీయుని స్మరించుకుంటూ నివాళులు అర్పించారు



# గ్రంథాలయాలు విజ్ఞాన బండాగారాలు






ప్రిన్సిపాల్ సురేష్

**దెందులూరు,నవంబర్ 28 నవభూమి** విద్యార్థుల్లో విజ్ఞానాన్ని పెంచడానికి ఆధునిక దేవాలయాలు గ్రంథాలయాలని గ్రంథాలయాలు విజ్ఞాన బండాగారాలని గుండుగోలను శ్రీవిద్య పాఠశాల ప్రిన్సిపల్ జి ,సురేష్ అన్నారు నుండి నవంబర్ లో జరిగిన 57వ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా డ్రాయింగ్, సింగింగ్, డిబేట్, తెలుగు పద్యాలు, మ్యూజికల్ చైర్స్ ల పోటీల్లో శ్రీవిద్యాలయ స్కూలుకు సంబంధించి 56 మంది విద్యార్థులకు షీల్డ్ ప్రధానోత్సవం చేయడం జరిగిందన్నారు ఆ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు వారిని ప్రోత్సహించి పంపించిన వారి తల్లిదండ్రులకు శ్రీ విద్యాలయ స్కూల్ యాజమాన్యం తరపున ప్రిన్సిపాల్ సురేష్ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రంథాలయాలే దేవాలయాలని పుస్తకాలే దేవుళ్ళని విద్యార్థులకు తెలిపారు. విద్యార్థులు గ్రంథాలయానికి వెళ్లి మంచి అవగాహన కలిగించుకోవాలని సూచించారు. గ్రంధాలయాలకు వెళ్లి పుస్తక పఠనం ఎవరైతే బాగా చేస్తారో వాళ్ళు మంచి మేధావులుగా తయారవుతారన్నారు. తాను కూడా చిన్నప్పుడు గ్రంథాలయానికి వెళ్లి చదువుకునేవాడినని తెలిపారు.ప్రతి ఒక్కరు కూడా రోజు గ్రంథాలయానికి వెళ్లి పుస్తకాలను చదవాలని పిలుపునిచ్చారు.

# ఏ ఆపద వచ్చినా అండగా ఉంటా

◆ టీడీపీ కార్యకర్తల కుటుంబాలకు భరోసా ఇస్తున్న మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి



**అనంత పురం నవంబర్ 28 నవభూమి** తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు ఏ ఆపద వచ్చినా తాను అండగా ఉంటానని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. కొత్తచెరువు మండలం తలమర్ల లో మృతి చెందిన కమ్మన్న కుటుంబాన్ని గురువారం మాజీ మంత్రి పరామర్శించి ఆ కుటుంబాన్ని ఓదార్చారు. పార్టీ కార్యకర్తల కుటుంబాలకు ఏ కష్టం వచ్చినా అన్ని విధాలుగా తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని ఆయన ఆ కుటుంబాలకు ఒక భరోసాను,ధైర్యాన్ని కల్గిస్తున్నారు. కమ్మన్న తెలుగుదేశం పార్టీకి ఎంతో చిత్తశుద్ధితో మంచి సేవలు అందించారని కొనియాడారు ఆ కుటుంబానికి పార్టీ తరపున పల్లె కుటుంబం తరపున ఎల్లవేళలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. మీ వెంట నాతో పాటు టీడీపీ కుటుంబ సభ్యులందరూ వెన్నంటీ ఉంటారని ధైర్యం చెప్పారు. వారి కష్టసుఖాల్లో ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చి వారికి మాజీ మంత్రి ఆర్థిక సాయం అందజేశారు.తలమర్లలో రామాంజనేయులు పరామర్శించిన మాజీమంత్రి.తలమర్ల గ్రామంలో అనారోగ్యానికి గురై మంచంపై విశ్రాంతి తీసుకుంటున్న టిడిపి కార్యకర్త రామాంజనేయులను పుట్టపర్తి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి టీడీపీ కార్యకర్తలతో కలిసి గురువారం పరామర్శించారు .ఆయనకు అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఆరోగ్యంగా త్వరగా కోలుకొని ఆరోగ్యవంతుడిగా తయారు కావాలని ఆయనకు ఆత్మ ధైర్యాన్ని కల్పించారు. ఆయన చికిత్సల అవసర నిమిత్తం కొంత ఆర్థిక సహాయాన్ని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి అందజేశారు .ఈ కార్యక్రమంలో కొత్తచెరువు మండల టిడిపి కుటుంబ సభ్యులు స్థానిక పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### ఏపీ విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ కోన శశిధర్‌ని కలిసిన మాజీ మంత్రి

# డాక్టర్ పల్లె అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

**అనంతపురం నవంబర్ 28 నవభూమి** అనంతపురం ఆర్ డి టి విశ్రాంతిభవనంలో ఉన్న విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ ని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిశారు . పుష్ప గుచ్చం అందించి శాలువాతో సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ,అనంతపురం ,సత్యసాయి ఉమ్మడి జిల్లా లో విద్యాభివృద్ధికి తగిన సహకారం ఇవ్వాలని విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కోన శశిధర్ ని ప్రత్యేకంగా కోరారు. అలాగే పుట్టపర్తి నియోజవర్గ పరిధిలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రిన్సిపల్ సెక్రటరీ కోన శశిధర్ దృష్టికి తీసుకువచ్చారు. సత్య సాయి జిల్లా విద్యాశాఖలో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలని అలాగే అక్రమంగా డిప్యూటేషన్ పై వచ్చిన వారిని అక్కడ నుండి బదిలీ చేసి , ఆస్థానంలో అర్హులైన సిబ్బందిని నియమించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతపురం ఉమ్మడి జిల్లాల విద్యా అభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని కోన శశిధర్ వారికి హామీఇచ్చారు.ఉపాధ్యాయులు, విద్యార్థుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు.



# సౌత్ సెంట్రల్ రైల్వే బోర్డు మెంబర్‌గా ముమ్మడి సక్కుకుమారి ఎంపిక

## చింతయ్య యాదవ్ సక్కు కుమారి దంపతులను ఘనంగా సన్మానించిన అభిమానులు



**దెందులూరు నవంబర్ 28 నవభూమి** సౌత్ సెంట్రల్ రైల్వే బోర్డ్ మెంబర్ గా ఏలూరు జిల్లా దెందులూరు మండలం చల్ల చింతలపూడి యాదవ్ ల పేట కు చెందిన దెందులూరు మాజీ జడ్పిటిసి సభ్యురాలు ముమ్మడి సక్కు కుమారి ని కేంద్ర ప్రభుత్వం ఎంపిక చేసింది. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా యాదవ సంఘం జిల్లా అధ్యక్షులుగా ఉన్న ముమ్మడి చింతయ్య యాదవ్ సతీమణి ముమ్మడి సక్కు కుమారిని రైల్వే బోర్డు డైరెక్టర్ గా ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ముమ్మడి సక్కు కుమారి.చింతయ్య యాదవ్ దంపతులను ఏలూరు పార్లమెంట్ ఎంపీ పుట్టా మహేష్ యాదవ్. ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ పలువురు వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ముమ్మడి సక్కు కుమారిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యాదవ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పెనుబోయిన మహేష్ యాదవ్ . బీసీ సెల్ మండల అధ్యక్షులు నున్న లక్ష్మణ్ బాబు. పిళ్ళంగొల్ల శ్రీలక్ష్మి.మండల తెలుగుదేశం పార్టీ కార్యదర్శి నాగన్న బోయిన సత్యనారాయణ గ్రామ మాజీ సర్పంచ్ ముమ్మడి మోహనరావు తదితరులు సక్కు కుమారి చింతయ్య దంపతులను ఘనంగా సన్మానించారు. పోతునూరు తో పాటు పలు గ్రామాలకు చెందిన యాదవ సంఘం నాయకులు టిడిపి అభిమానులు జనసేన భాజపా నాయకులు వారికి శుభాకాంక్షలు తెలిపారు

# పూలే విగ్రహానికి నివాళులు అర్పించిన జడ్పీ చైర్మన్ గిరిజమ్మ

**అనంతపురం నవంబర్ 28 నవభూమి** జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ వారి ఆధార్యంలో, జ్యోతిబాఫూలే వర్ధంతిని పురస్కరించుకుని నగరంలోని జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉమ్మడి అనంతపురము జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ పాల్గొన్నారు,ఈ కార్యక్రమంలో మొదటగా పూలే విగ్రహానికి పుష్పమాలలతో నివాళులు అర్పించారు, అనంతరం చైర్ పర్సన్ గిరిజమ్మ మాట్లాడుతూ సమాజంలో కుల వివక్షత, సమానత్వంతో పాటు, స్త్రీ విద్య తోనే అభివృద్ధి సాధ్యమని భావించి ఆ దిశగా వారి జీవితాన్ని సమాజానికి అంకితం చేయడమే కాకుండా, వారి సతీమణి సావిత్రి బాయి పూలే ని కూడా వారి అడుగుజాడల్లో నడిపించి సమాజానికి ఎనలేని సేవలు అందించారని, ప్రతి ఒక్కరు ఆ మహనీయుడి స్ఫూర్తితో వారి ఆశయ సాధన దిశగా నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్థిక శాఖా మంత్రి పయ్యావుల కేశవ్ ప్రభుత్వ విప్ రాయదుర్గం శాసన సభ సభ్యులు, అనంతపురము, శింగనమల శాసన సభ సభ్యులు, జిల్లా కలెక్టరు, అనంతపురము నగర పాలక మేయరు, జిల్లా ప్రజా పరిషత్ వైస్ చైర్ పర్సన్, డిప్యూటి మేయర్లు, కార్పొరేటర్లు, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారులు మరియు బి.సి.సంఘ నాయకులు పాల్గొన్నారు.



## పోతునూరులో ఘనంగా యాదవ సంఘం

# కార్తీక వనసమారాధన

◆ చింతయ్య సక్కు కుమారి దంపతులను సన్మానించిన పోతునూరు యాదవసంఘం నాయకులు

**దెందులూరు నవంబర్ 28 నవభూమి** యాదవ కులస్తులందరూ విద్య వైద్యం. పారిశ్రామిక. రాజకీయ అన్ని రంగాల్లోనూ ముందుకు వెళ్లాల్సిన అవసరం ఇంకా ఉందని బీసీలను ఇతర కులాలను గౌరవిస్తూనే మన యాదవుల అభివృద్ధి సంక్షేమానికి అందరం కృషి చేద్దామని జిల్లా యాదవ సంఘం అధ్యక్షులు ముమ్మడి చింతయ్య యాదవ్. రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ పెనుబోయిన మహేష్ యాదవ్ అన్నారు. గురువారం దెందులూరు మండలం పోతునూరు గ్రామంలో పోతునూరు గ్రామ యాదవ సంఘం ఆధ్వర్యంలో యాదవ సంఘం నాయకులు. తెలుగుదేశం పార్టీ పోతునూరు గ్రామ పార్టీ కార్యదర్శి నున్న లక్ష్మణరావు. డొక్కు వెంకటేశ్వరరావు చవల ధర్మారావు.తలారి రామకృష్ణ .నాగనబోయిన ఉయ్యూరు.మరియు యాదవ సంఘం యూత్ ఆధ్వర్యంలో పోతునూరు కార్తీక వన సమారాధన కమిటీ ఆధ్వర్యంలో వన సమారాధన కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా నృత్యాలు .డాన్సులు. పాటల పోటీలు తదితర సాంస్కృతి కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా యాదవుల్లో ఉన్నత స్థానాల్లో ఉన్న జిల్లా యాదవ సంఘం అధ్యక్షులు. టిడిపి కీలక నేత ముమ్మడి చింతయ్య యాదవ్. నూతన రైల్వే సౌత్ సెంట్రల్ బోర్డ్ మెంబర్గా ఎంపికైన తెలుగుదేశం పార్టీ మహిళా నాయకురాలు .చల్ల చింతలపూడి గ్రామ ముద్దుబిడ్డ. దెందులూరు మండల మాజీ జడ్పిటిసి ముమ్మడి సక్కు కుమారి చింతయ్య యాదవ్ దంపతులను యాదవ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. అనంతరం దెందులూరు గ్రామానికి చెందిన టి ఎన్ ఎఫ్ ఎస్ తెలుగు విద్యార్థి విభాగం ఏలూరు పార్లమెంట్ అధ్యక్షులు. మరియు నూతన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ పెను బోయిన మహేష్ యాదవ్ ను. మాగంటి హేమ సుందర్ .కాట్రు బాలు యాదవ్.తలకొండ జమలయ్య యాదవ్లను యాదవ యూత్ ఆధ్వర్యంలో యూత్ నాయకులు నున్న శివ భవానీ.డోక్కు సాయిరాం.పాముల సురేష్.యాదవ సంఘం నాయకురాలు పిళ్ళంగోళ్ల శ్రీలక్ష్మి తదితరులను ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో యాదవ కులస్తులు






పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# స్కూల్ గ్రాండ్స్ మంజూరు చేయాలి

**కుకునూరు విలేకరి (నవభూమి) నవంబరు 28:-** ఈరోజు మండల కేంద్రంలో జరిగిన యుటిఎఫ్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో %బ్ట% జిల్లా కార్యదర్శి కూన కమల్ కుమార్ మాట్లాడుతూ ఐటీడీఏ పరిధి ట్రైబల్ వెల్ఫేర్ జిపిఎస్ పాఠశాలలకు గత నాలుగు సంవత్సరాలుగా ఎటువంటి గ్రాండ్స్ ఇవ్వడం లేదు. మరియు ఈ సంవత్సరం కూడా ఎటువంటి స్కూల్ గ్రాండ్స్ ఇవ్వలేదు. స్కూల్ గ్రాండ్స్ ఇచ్చే సర్వ శిక్ష అభియాన్ %బూూ% ఏలూరు వారు ఈ పాఠశాలలను మరిచినారు. కనీసం ఐటిడిఏ వారు కూడా గుర్తుంచుకొని ఈ పాఠశాలకు ఎటువంటి స్కూల్ గ్రాండ్స్ మంజూరు చేయడం లేదు. శుద్ధముక్కల దగ్గర నుండి కాగితాల దగ్గర నుండి జిరాక్సుల దగ్గర నుండి పిల్లలకు ఆట వస్తువుల నుండి ఇంకా ఎన్నో రకాల కార్యక్రమాలు ఎన్నో రకాల పనులకు ఉపాధ్యాయులు సొంత డబ్బులు కేటాయించుకోవలసి వస్తున్నది .మండల పరిషత్ పాఠశాలలకు మాత్రం ఇచ్చి ఈ పాఠశాలలను అధికారులు గ్రాండ్స్ ఇవ్వకుండా మర్చి దాటవేయడం అనేది చాలా బాధాకరమైన విషయం.ఎట్టి పరిస్థితుల్లో స్కూల్ గ్రాండ్స్ ట్రైబల్ వెల్ఫేర్ జిపిఎస్ పాఠశాలలకు వెంటనే నిధులు మంజూరు చేయాలని ఏలూరు



విద్యాశాఖ అధికారి మరియు ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ ఐటీడీఏ వారిని కోరుతున్నాము.లేనియెడల మా సంఘంగా మేము ఆందోళన కార్యక్రమాలకు దిగాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బానారీ.బాలకృష్ణ, మండల అధ్యక్షులు వాంకుడోతూ నాగేశ్వరరావు,మండల ప్రధాన కార్యదర్శి తాడేపల్లిశ్రీను,కీసర సాంబశివరావు,శాలి రవికుమార్, కరుణానిధి తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలు అరికట్టేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలి

◆ చైతన్య జ్యోతి వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు శ్రీనివాస రావు

**నెల్లూరు,నవంబర్ 28, (నవభూమి)::** బాల్య వివాహాలు అరికట్టే విధంగా ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండి.. బాల్య వివాహాలను అరికట్టే విధంగా ప్రతి ఒక్కరు ముందుకు రావాలని చైతన్య జ్యోతి వెల్ఫేర్ సొసైటీ ఐ శ్రీనివాసరావు పిలుపునిచ్చారు.నెల్లూరు నగరంలోని ఏపీయూడబ్ల్యూజేఏ ప్రెస్ క్లబ్లో విలేకరుల సమావేశంలో చైతన్య జ్యోతి వెల్ఫేర్ సొసైటీ ఐ శ్రీనివాసరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా బాల్ వివాహ్ ముక్తి భారత్ (బాల్య వివాహ రహిత భారత్) ప్రచారాన్ని న్యూఢిల్లీలో ప్రారంభించారని, చైతన్య జ్యోతి వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో బాల్య వివాహ రహిత భారత్ ర్యాలీలు, ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నా మన్నారు.బాల్య వివాహ రహిత భారత్ అని నినాదాన్ని ప్రతి ఒక్కరికి అవగాహన కలిగించే విధంగా చైతన్య జ్యోతి వెల్ఫేర్ సొసైటీ పనిచేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో చైతన్య జ్యోతి వెల్ఫేర్ సొసైటీ సభ్యులు శ్రీనివాస రావు, నవీన్,కిరణ్ కుమార్,మనోజ్,పాల్గొన్నారు.



# దెందులూరు ప్రజా సేవకుడు డిపిఆర్ పుట్టినరోజు వేడుకలు

## డ్రైవర్ల అసోసియేషన్ రాష్ట్ర నాయకులు జన్మదిన వేడుకలు

## విస్తృతంగా అన్ని రాష్ట్రాల్లో సేవా కార్యక్రమాలు



**దెందులూరు నవంబర్ 28 నవభూమి** దెందులూరు గ్రామం తో పాటు నియోజవర్గంలోనూ జిల్లాలను రాష్ట్రవ్యాప్తంగా విద్య. వైద్యం . సేవా కార్యక్రమాలు విస్తృతంగా చేస్తున్నాను అని దెందులూరు గ్రామానికి చెందిన ప్రజా సేవకుడు. డ్రైవర్ల అసోసియేషన్స్ రాష్ట్ర నాయకులు ధరణికోట పోతురాజు (డీ పీ ఆర్) అన్నారు. బుధవారం తమిళనాడు రామేశ్వరంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ద్వారకాతిరుమల దగ్గర తూరల లక్ష్మీపురం స్వాములు చేతుల మీదగా కేక్ కట్ చేసి స్వాములుకి భిక్షా కార్యక్రమం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ధరణికోట పోతురాజు డిపి ఆర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం తమిళనాడులో తన పుట్టినరోజు వేడుకలు జరగటం ప్రతి సంవత్సరం స్వాములు చేతుల మీదగా తన పుట్టినరోజు జరగటం చాలా సంతోషంగా ఉందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో వీర గురుస్వామి కోటి స్వామి సిద్దయ్య స్వామి. తాతారావు స్వామి. సాయి స్వామి మణి స్వామి పాల్గొన్నారు నా పుట్టిన రోజు వేడుకల్లో పాల్గొన్న స్వామి అందరికీ నా ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పుస్తకాలు పెన్నులను డిపిఆర్ అందజేశారు ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ తో పాటు రాష్ట్రాల్లో అయ్యప్ప మాలదారులకు  కర్ణాటక మహారాష్ట్ర పంజాబ్ తో పాటు పలు రాష్ట్రాల్లో డిపిఆర్ అభిమానులు జన్మదిన వేడుకలు నిర్వహించారు

# శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయ నిర్మాణానికి ఆర్థిక సహాయం

**కోసిగి. నవంబర్28(నవభూమి)** మండల కేంద్రమైన కోసిగిలోని ఉరుకుంద రోడ్డు సమీపాన నిర్మాణంలో ఉన్న శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి నూతన ఆలయ నిర్మాణం కోసం జనసేన మండల నాయకులు అలాగే బజాజ్ షోరూం డీలర్ పెర్లి అనుమేష్ 12.. వేల రూపాయలు విరాళం అందజేశారు . గురువారం  నగదును వీరబ్రహ్మేంద్రస్వామి గుడి ఆలయ పెద్దలు కమ్మరి బ్రహ్మయ్య చారి, మోనేష్ ఆచారి,బుడుములదోడ్డ య్య ఆచారి, కమ్మరి తాయన్న లకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచంలో ఏ వింత జరిగినా ముందస్తుగానే కాలజ్ఞానాన్ని వివరించిన శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారు గుర్తొస్తారన్నారు. కాలజ్ఞాన తత్వాలను బోధించిన యోగి, హేతువాది సంఘసంస్కర్త అన్ని మతాలు ఒకటే అని చెప్పినా మహాయోగి సాక్షాత్తు దైవ స్వరూపుడైన శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారి ఆలయానికి ఆర్థిక సహాయం చేయడం ఎన్నో జన్మల పుణ్యఫలం స్వామి వారి ఆలయానికి సహాయం చేయడం  అని వారు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఆలయ పెద్దలు పాల్గొన్నారు..



# కందులపాడు రహదారికి మోక్షం

◆ రోడ్డుకు అడ్డంగా అక్రమంగా వేసిన ఇనుప స్తంభాలు తొలగింపు:ఎమ్మెల్యే ఆనందరావుకి అభినందనలు

**అమలాపురం (నవభూమి)** బండారులంక పంచాయతీ పరిధిలో కుందులపాడు ప్రభుత్వ పంచాయతీ రహదారిపై కొంతమంది అక్రమంగా రోడ్డు మధ్యలో వేసిన ఇనుప స్తంభాల వల్ల గత తొమ్మిది నెలలుగా కందులపాడు గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు అడ్డంగా పాతిన ఇనుప స్తంభాల వల్ల అత్యవసర పరిస్థితులు ఏర్పడినప్పుడు కనీసం అంబులెన్స్ కూడా వెళ్లలేని పరిస్థితి ప్రజలు ఎదుర్కొన్నారు ఇదే సందర్భంలో చెత్త బండి మంచినీటి ట్యాంకు సెప్టిక్ ట్యాంకు లాంటి నిత్య అవసరాల వాహనాలు కూడా కందులపాడు కాలనీలోకి వెళ్ళనీయకుండా ఇనుప స్తంభాలు అడ్డంగా పాతడం వలన ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటూ అనేక సందర్భాలలో అధికారులకు విన్నవించుకున్నారు బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద నిరసన తెలిపి చివరకు స్థానిక శాసనసభ్యులు ఐతాబత్తుల ఆనందరావు దృష్టికి తీసుకెళ్లగా ఆయన స్పందించి సకాలంలోనే రోడ్డుకి మధ్యలో అక్రమంగా పాతిన ఇనుప స్తంభాలను తక్షణం తొలగించాలని ఆదేశాలు జారీ చేయడంతో పంచాయతీ అధికారులు గ్రామ పెద్దల సమక్షంలో గురువారం రోడ్డుకు అడ్డంగా ఉన్న ఇనుప స్తంభాలను తొలగించి కొందలపాడు ప్రజల రాకపోకలకు ఇబ్బంది లేకుండా రోడ్డుకు మోక్షం కల్పించారు దీనిపై కుందులపాడు గ్రామ ప్రజలు స్థానిక శాసనసభ్యులు అయితా బత్తుల ఆనందరావు మరియు తమ పక్షాన నిలబడి తమకు అండగా ఉండి ఇనుప స్తంభాల తొలగించే వరకు న్యాయం కావాలని ఉద్యమం చేసిన





బహుజన సమాజ్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి పొలమూరి మోహన్ బాబు విద్యార్థి సంఘం నాయకులు రేవు తిరుపతిరావు పంచాయతీ అధికారులు రెవిన్యూ మరియు పోలీస్ అధికారులకు గ్రామ పెద్దలకు అభినందనలు తెలిపారు

# ట్రాఫిక్ రూల్స్ అతిక్రమిస్తే చర్యలు తప్పవు

◆ సౌత్ ట్రాఫిక్ ఎస్సై పి చంద్రమౌళి

◆ వాహనాలను తనిఖీ చేసిన ట్రాఫిక్ పోలీసులు

**నెల్లూరు,నవంబర్ 28, (నవభూమి)::**వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు ట్రాఫిక్ రూల్స్ పాటించి.. ట్రాఫిక్ పోలీసులకు సహకరించాలని, అలాకాకుండా ట్రాఫిక్ రూల్స్ అతిక్రమించిన వాహనదారులపై కఠిన చర్యలు తప్పవని సౌత్ ట్రాఫిక్ ఎస్ఐ పి చంద్రమౌళి హెచ్చరించారు. నెల్లూరు నగరంలోని అన్నమయ్య సర్కిల్ ప్రాంతంలో సౌత్ ట్రాఫిక్ ఎస్ఐ పి చంద్రమౌళి, ట్రాఫిక్ పోలీస్ సిబ్బందితో కలిసి స్పెషల్ డ్రైవ్ లో వాహనానికి సంబంధించిన ఆర్ సి పత్రాలు,డ్రింక్ అండ్ డ్రైవ్ తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా సౌత్ ట్రాఫిక్ ఎస్ఐ పి చంద్రమౌళి మాట్లాడుతూ నెల్లూరు జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్ ఆదేశాల మేరకు సౌత్ సిఐ వెంకట్ రెడ్డి సూచనలతో వాహనాల స్పెషల్ డ్రైవ్ తో పాటు డ్రింక్ అండ్ డ్రైవ్ తనిఖీ  నిర్వహించామన్నారు.వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు తప్పనిసరిగా వాహనానికి సంబంధించిన ఆర్సి,ఇన్సూరెన్స్,పొల్యూషన్ తప్పనిసరిగా ఉండాలని.. అలాగే లైసెన్స్ కూడా కలిగి ఉండాలని,అలాకాకుండా ట్రాఫిక్ రూల్స్ అతిక్రమించి వాహనాలు నడిపితే కేసు నమోదు చేయడంతో పాటు వాహనాన్ని కూడా చేస్తామని హెచ్చరించారు.నో పార్కింగ్ ఉన్న ప్రాంతంలో వాహనాలు పార్కింగ్ చేస్తే.. కఠిన చర్యలు తప్పవని,ట్రాఫిక్ కు ఇబ్బంది కలిగే విధంగా వాహనాలు పార్కు చేయరాదని,ట్రాఫిక్ రూల్స్ కు వ్యతిరేకంగా వాహనాలు పార్కింగ్ చేస్తే కఠిన





చర్యలు తప్పవని,వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు ట్రాఫిక్ రూల్స్ పాటించి.. ట్రాఫిక్ పోలీసులకు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సౌత్ ట్రాఫిక్ కానిస్టేబుల్ రవికుమార్,తదితరులు పాల్గొన్నారు.

# నీటి సంఘాల ఎన్నికలు సమర్ధంగా నిర్వహించాలి

**బాపట్ల నవభూమి–:** నీటి సంఘాల ఎన్నికలు సమర్ధంగా నిర్వహించడానికి అధికారులు సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు. నీటి సంఘాల ఎన్నికల ఎన్నికల నిర్వహణపై జల వనరులు, రెవిన్యూ శాఖ అధికారులతో గురువారం కలెక్టరేట్‌లో ఆయన సమావేశం నిర్వహించారు. ఆయకట్టు భూములలో పంటలు సాగు చేస్తున్న రైతులందరికీ ఓటు హక్కు ఉండాలని కలెక్టర్ చెప్పారు.డిసెంబర్ 8వ తేదీన నీటి సంఘాల ఎన్నికల నిర్వహణకు అధికారులు ఏర్పాట్లు చేయాలన్నారు.ఎన్నికల అధికారుల నియామకం తదితర ఏర్పాట్లు ముందస్తుగా చేసుకోవాలన్నారు.పారదర్శకంగా ఎన్నికలు జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.సిసిఆర్‌సి కార్డుదారులను పరిగణనలోకి తీసుకోవాలన్నారు.ఎన్నికల సందర్భంగా లా అండ్ ఆర్డర్ సమస్యలు రాకుండా పోలీస్ యంత్రాంగం పటిష్టమైన బందోబస్తు నిర్వహించాలన్నారు. మండల స్థాయిలోని అధికారులకు డివిజన్ స్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఐదో తేదీన ఎన్నికల ప్రకటన జారీ చేయాలన్నారు. డిసెంబర్ 8వ తేదీన నీటి సంఘాల ఎన్నికలు జరుగుతాయన్నారు. జిల్లాలో 1,944 టెరిటోరియల్ కానిస్టెన్సీస్ ఉన్నాయన్నారు. ఇందులో ఒక్కొక్క సభ్యుడి ఎన్నిక జరగాలన్నారు. 170 నీటి సంఘాలకు అధ్యక్ష, ఉపాధ్యక్షుల ఎన్నికలు జరపాలన్నారు. డిసెంబర్ 11వ తేదీన 22 డిసి (కాల్వ కమిటీలు) ఎన్నిక జరుగుతుందని తెలిపారు. డిసెంబర్

జిల్లా కలెక్టర్ వెంకట మురళి



14వ తేదీన కె డబ్ల్యూ డి (పశ్చిమ కృష్ణ డెల్టా) ప్రాజెక్ట్ కమిటీకి చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికలు నిర్వహించాల్సి ఉందన్నారు. సమస్యలు ఉత్పన్నం గాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.ఈ సమావేశంలో జిల్లా అదనపు ఎస్పీ విఠలేశ్వర్, జల వనరుల శాఖ ఎస్ఈ అబూతలీమ్, ఈ ఈ వెంకటరత్నం, ఇంజినీరింగ్ అధికారులు, తహసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## ఒకప్పుడు పాలకులం ఇప్పుడు యాచకులం



**కొత్తపేట నవభూమి:** రావులపాలెం మండల యాదవ సంఘం ఆధ్వర్యంలో గురువారం మందపల్లి పెంకుల పాటి గురువు మధ్య కాశీ రాజు తోటలో యాదవ కార్తీక వన సమారాధన అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో యాదవ కుటుంబాలు అధిక సంఖ్యలో పాల్గొని ఆటలు పాటలతో సంతోషంగా గడిపారు. పదో తరగతిలో అధిక మార్కులు తెచ్చుకున్న యాదవ బాలబాలికలకు బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కొందరు మాట్లాడుతూ ఒకప్పుడు పాల కులం ఇప్పుడు యాచకులం అయ్యామని అన్నారు.వారిలో చైతన్యం లేకపోవడమే వెనుకబాటుతనానికి కారణం అన్నారు.తమ సామాజిక వర్గం బలోపేతం కావడానికి చదువు ఒక్కటే మార్గమని, ప్రతి ఒక్కరూ బాగా చదువుకుని ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు.ఇకపై తమలో చదువుకునే పిల్లలకు ప్రోత్సాహం, సలహాలు సూచనలు అందిస్తూ మనవారిని అత్యంత చైతన్యవంతులను చేసి మరింత ముందుకు వెళ్ళాలన్నారు. ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం సంతోషదాయకమని, ఈ స్ఫూర్తితో అందరూ ఐకమత్యంగా మునుముందుకు సాగాలని కొందరు అన్నారు. ఈ కార్యక్రమంలో గంగుల వీరబాబు, ప్రెసిడెంట్ బయ్యా వెంకన్న ,మెరుగుమువ్వల మాధవరావు, కానుబోయిన ధనరాజు, పాశం చింతరావు యాదవ్, సభ్యులు, మండలాధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు

## ప్రజా ఉద్యమకారుడు మహాత్మా జ్యోతిరావు పూలే:కలెక్టర్ వెంకటమురళి



**బాపట్ల నవభూమి–:** ప్రజా ఉద్యమకారుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు.మహాత్మా జ్యోతిరావు పూలే 134వ వర్ధంతి కార్యక్రమం గురువారం బాపట్లలో జరిగింది.స్థానిక పట్టణంలోని ఆర్టీసీ డిపో సమీపంలో ఉన్న మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహానికి జిల్లా కలెక్టర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.మహిళలకు విద్య అవసరమని గుర్తించిన మేధావిగా అభివర్ణించారు. ప్రజలలో చైతన్యం తెచ్చిన మహనీయులని ఆయన కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో పి.గ్లోరియా,జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఇన్చార్జి అధికారి రాజేష్ దాసు,బీసీ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జ్యోతిరావు పూలేకి ఎమ్మెల్యే వేగేశన ఘన నివాళి

**బాపట్ల నవభూమి–:** మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా బాపట్ల పట్టణంలోని చీల్‌రోడ్డు వద్ద ఉన్న వారి విగ్రహానికి ఎమ్మెల్యే వేగశన నరేంద్ర వర్మ రాజు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రఘునాథ రెడ్డి,తాతా జయప్రకాష్ నారాయణ,పమిడి భాస్కర్ రావు,తెలుగుదేశం,జనసేన,బిజెపి నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి పర్యటనను

# జయప్రదం చేయాలి



### విద్యాశాఖ కమిషనర్ విజయరామరాజు



**బాపట్ల నవభూమి–:** విద్యార్థుల ప్రగతిపై నిర్వహించే తల్లిదండ్రుల సమావేశానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హాజరవుతారని రాష్ట్ర విద్యాశాఖ కమిషనర్ విజయరామరాజు తెలిపారు.రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన ఖరారు కావడంతో విద్యాశాఖ కమిషనర్ బుధవారం బాపట్లకు చేరుకున్నారు.సీఎం పర్యటనపై జిల్లా కలెక్టర్‌తో చర్చించారు.మెగా పేరెంట్స్ అండ్ టీచర్స్ మీటింగ్‌కు హాజరయ్యే మున్సిపల్ పాఠశాలను సందర్శించారు.పాఠశాల ఆవరణలోని ప్రతి తరగతి గదిని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళితో కలిసి ఆయన పరిశీలించారు.విద్యార్థుల ప్రగతి, విద్యా బోధనపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.పాఠశాలలోని ఆయా భవనాలు,తాగునీటి వసతి,మరుగుదొడ్లను పరిశీలించారు.విద్యార్థులకు ఆరోగ్య పరీక్షల నిర్వహణ,హెల్త్ కార్డుల జారీ ప్రక్రియను ఆయన పరిశీలించారు.రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనను జయప్రదం చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు.ప్రధానంగా విద్యార్థుల ప్రగతిపై అధికారులు దృష్టి సారించాలన్నారు.912 మంది విద్యార్థులు,విద్యార్థుల తల్లిదండ్రులు డిసెంబర్ 7వ తేదీన హాజరయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.విద్యార్థుల్లో స్ఫూర్తినింపడానికి ఉన్నత స్థాయికి ఎదిగిన ఈ పాఠశాలకు చెందిన పూర్వ విద్యార్థులను ఆహ్వానించాలన్నారు.విద్యార్థులే ఆహ్వాన పత్రికలు సిద్ధం చేసేలా చూడాలన్నారు.ప్రభుత్వ వసతి గృహాలలో వసతి పొందుతూ ఈ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులను ఆహ్వానించాలన్నారు.విద్యార్థుల తల్లిదండ్రులు మాత్రమే కార్యక్రమానికి హాజరయ్యేలా చూడాలన్నారు.ప్రతి తరగతి గదిని పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి హాజరయ్యే కార్యక్రమంలో వేదికను సిద్ధం చేసుకోవాలన్నారు.మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం తయారు చేయాలన్నారు.విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యాలు లేకుండా చూడాలన్నారు.విద్యార్థుల తల్లులకు రంగవల్లుల పోటీలు,విద్యార్థుల తండ్రులకు టగ్గాఫ్ వార్ పోటీలను నిర్వహించాలన్నారు.విద్యార్థుల ప్రగతి పత్రాలపై తల్లిదండ్రులతో సమగ్రంగా చర్చ జరిగేలా ప్రణాళికల రూపొందించుకోవాలన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు.విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశానికి వారిని ఘనంగా ఆహ్వానిస్తున్నట్లు చెప్పారు. పాఠశాలలోని విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని కార్యక్రమాలు చేపడుతున్నట్లు వివరించారు.రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో పోలీస్ కవాతు మైదానంలో సిద్ధం చేసిన హెలిప్యాడ్,పాఠశాలకు చేరుకునే మార్గంపై చర్చించారు.తదుపరి పాఠశాలలో నిర్వహించే కార్యక్రమాలను కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లారు.ఆయన వెంట సమగ్ర శిక్ష అభియాన్ ఎస్ పిడి శ్రీనివాసరావు,విద్యాశాఖ ఆర్‌జెడి,జిల్లా రెవిన్యూ అధికారి జి. గంగాధర్ గౌడ్,ఆర్డీవోలు,వివిధశాఖల జిల్లా అధికారులు తదితరులు ఉన్నారు.

## బాల్యవివాహాల ఆలోచనను

# తుడిచి పెట్టేయాలి

### చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు

**బాపట్ల నవభూమి–:** బాల్య వివాహాల ఆలోచనను తుడిచిపెట్టేయాలని బాల్య వివాహాలను అరికట్టేందుకు ప్రజల్లో మరింత అవగాహన పెంచాలని జిల్లా టీడీపీ అధ్యక్షులు,బావుడా చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు పేర్కొన్నారు.దేశంలో బాల్యవివాహాల పరిస్థితి భయంకరంగా ఉందని లెటర్ అండ్ స్పిరిట్‌లో బాల్య వివాహ చట్టాన్ని అమలు చేయడం లేదని పేర్కొన్నారు.బాల్య వివాహాలు జీవిత భాగస్వామిని ఎంపిక చేసుకునే మైనర్ల స్వేచ్ఛ,సంకల్పాన్ని ఉల్లంఘించడమేనని సుప్రీంకోర్టు పేర్కొనబడిన్నారు.బాల్య వివాహాలను అరికట్టడానికి బాల్య వివాహ చట్టం కఠినంగా అమలు చేయడం కోసం సుప్రీంకోర్టు మార్గదర్శకాలను జారీ చేసిందని తెలిపారు.అందరం కలిసి బాల్య వివాహలా నిర్మూలనకై ఉద్యమించలన్నారు. పట్టణ సీఐ అహ్మద్ జానీ మాట్లాడుతూ బాల్యవివాహాలు ప్రభలంగా ఉన్న ప్రాంతాలలో తప్పనిసరిగా పాఠ్యాంశాలలో దాన్ని నివారణకు సంబంధించిన సమాచారాన్ని చేర్చాలని ఈ తీర్పులో పేర్కొనబడినదన్నారు.2030 నాటికి భారతదేశాన్ని బాల్య వివాహ రహిత దేశంగా మార్చటానికి వీల్కైనంత త్వరగా మార్గదర్శకత్వం అనుసరించాలని రాష్ట్ర ప్రభుత్వాలకి విజ్ఞప్తి చేసిందన్నారు. భారతదేశంలో బాల్య వివాహాలను అంతమొందించడానికి కృషిలో భాగంగా సిఫార్డ్ స్వచ్ఛంద సేవా సంస్థ కీలక భాగస్వామిగా ఉందని వెల్లడిరచారు. భారతదేశంలో బాల్య వివాహ రహిత దేశంగా మార్చడంలో ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలియజేశారు.ఈ కార్యక్రమానికి బుడా చైర్మన్ సలగల రాజశేఖర్,పట్టణ సీఐ అహ్మద్ జానీ,హాజరై అనంతరం పోస్టర్ ఆవిష్కరణ చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్.యఫ్.ఐ.ఆర్.డి అధినేత రవి ప్రదీప్,కో–ఆర్డినేటర్ బడుగు కిషోర్,సచివాలయ మహిళా పోలీసులు,అంగన్వాడీ సూపర్ వైజర్స్ తదితరులు పాల్గొన్నారు.



## శివాలయంలో ఎమ్మెల్యే వేగేశన ప్రత్యేక పూజలు



**బాపట్ల నవభూమి–:** కార్తీక మాసం సందర్భంగా నందిరాజుతోట గ్రామంలోని శివాలయంలో ఎమ్మెల్యే వేగశన నరేంద్ర వర్మ రాజు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి తాతా జయప్రకాష్ నారాయణ, మండల పార్టీ అధ్యక్షులు ముక్కామల సాంబశివరావు, గ్రామ పార్టీ అధ్యక్షులు కందుల బాలకోటేశ్వరరావు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సభ్యత్వం పొందినవారికి పార్టీ అండగా ఉంటుంది

### టిడిపి టౌన్ అధ్యక్షులు కాశీ విశ్వనాథ్ దని



**కౌతాళం, నవంబర్ 28, నవభూమి–:** సభ్యత్వం పొందినవారికి పార్టీ అండగా ఉంటుందని టిడిపి టౌన్ అధ్యక్షులు కాశీ విశ్వనాథ్ దని పేర్కొన్నారు. కౌతాళం టౌన్ లో తెలుగుదేశం పార్టీ కర్నూలు జిల్లా అధ్యక్షులు .శ్రీ పాలకుర్తి తిక్కారెడ్డి, ఉరుకుంద ఈరన్న స్వామి దేవస్థానం మాజీ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ శ్రీ చెన్న బసప్ప దేని ఆదేశాల మేరకు సభ్యత్వం నమోదు కార్యక్రమంలో పాల్గొని వంద రూపాయలు సభ్యత్వంతో ఐదు లక్షల ప్రమాద బీమా, సాధారణ మరణానికి పదివేల రూపాయలు ఆర్థిక సాయం చేస్తూ కార్యకర్తలకు వారి కుటుంబసభ్యులకు విద్య,వైద్యానికి సహాయ సహకారాలు అందిస్తుందన్నారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, పార్టీ సానుభూతిపరులు మరియు ప్రజలందరూ సభ్యత్వం చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి రాజబాబు, టీడీపీ మైనారిటీ సెల్ జిల్లా కార్యదర్శి రహిమాన్ , గిడ్డయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయాలను సాధిద్దాం

### ఎంఆర్పిఎస్ నాయకులు

**కౌతాళం, నవంబర్ 28 నవభూమి–:** మండల కేంద్రమైన కౌతాళంలో మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా గురువారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఆయనకు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్పిఎస్ మండల ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు మండల కోశాధికారి రేవన్న కౌతాళం టౌన్ అధ్యక్షులు ఎస్ ఆనంద్ ఉపాధ్యక్షులు ఉలిగయ అధికార ప్రతినిధి శివకుమార్ ఎమ్మార్పీఎస్ నాయకులు కిరణ్ చిన్న పాల్గొన్నారు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిరావు పూలే గారి వర్ధంతిని స్మరించుకుంటూ ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు. వారు మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయాలను సాధిద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.



# హెూటల్స్‌పై అసత్య ప్రచారాలు చేయడం సరికాదు

◆ నెల్లూరు హెూటల్ అసోసియేషన్ నాయకులు



**నెల్లూరు,నవంబర్ 28,(నవభూమి)::** నెల్లూరు నగరంలో అన్ని హెూటల్స్ లలో నాణ్యత పరిమాణాలు పాటిస్తూ.. కస్టమర్లకు నాణ్యమైన ఆహారాన్ని అందిస్తున్నామని.. హెూటల్స్ లో తయారు చేసే ఆహారంలో బొద్దింకలు ఉన్నాయని.. ఆ హెూటల్ కు చెడ్డ పేరు తెచ్చే విధంగా కొంతమంది అదే పనిగా పనికట్టుకొని సోషల్ మీడియాలో వైరల్ చేస్తున్నారని.. అటువంటి వారిపై త్వరలో జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్ కు ఫిర్యాదు చేస్తామని.. హెూటల్ పై అసత్య ప్రచారాలు మానుకోవాలని నెల్లూరు జిల్లా హెూటల్స్ అసోసియేషన్ నాయకులు పేర్కొన్నారు. నెల్లూరు నగరంలోని ప్రెస్ క్లబ్ లో హెూటల్ అసోసియేషన్ నాయకులు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ హెూటల్స్ లో నాణ్యత పరిమాణాలు పాటిస్తున్నప్పటికీ నెల్లూరు నగరంలో ఉన్న హెూటల్స్ పై ఫుడ్ ఇన్స్పెక్టర్లు కావాలనే దాడులు చేస్తున్నారని.. హెూటల్స్ పై దాడులు చేయడం సరికాదని.. హెూటల్స్ లో నాణ్యమైన ఆహారాలు తయారు చేసి కస్టమర్లకు రుచికరమైన ఆహారం అందిస్తున్నామన్నారు. కస్టమర్ కు మంచి ఆహారం అందిస్తేనే.. హెూటల్స్ కు మంచి పేరు వస్తుందని ఉద్దేశంతో కస్టమర్లకు రుచికరమైన ఆహారాన్ని అందిస్తున్నామన్నారు. నిత్యవసరాలు ధరలు పెరుగుతున్నప్పటికీ కస్టమర్లకు సరసమైన ధరలకే మటన్,చికెన్ బిర్యానీలతోపాటు శాఖాహారం అందిస్తున్నామన్నారు. హెూటల్స్ పై లేనిపోని అసత్యపచారాలు చేస్తున్న వారిని గుర్తించి.. త్వరలో జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేస్తామన్నారు. హెూటల్స్ పై వస్తున్న అసత్య ప్రచారాలు ఎవరు కూడా నమ్మాల్సిన అవసరం లేదని.. హెూటల్స్ లో నాణ్యత పరిమాణాల పాటిస్తూ.. రుచికరమైన ఆహారాన్ని అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు జిల్లా హెూటల్ అసోసియేషన్ నాయకులు,హెూటల్స్ అధినేతలు, తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీకి బిగ్ షాక్

◆ సైకిల్ ఎక్కిన వైసిపి నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, సర్పంచ్ సత్యనారాయణ రెడ్డి

◆ పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి





**ఎమ్మిగనూరు నవభూమి–:** రాష్ట్రంలో అధికారం కోల్పోయిన వైసీపీ పరిస్థితి దారుణంగా మారింది. ఇప్పటికే ఎమ్మిగనూరు నియోజకవర్గంలో వైసీపీకి చెందిన కౌన్సిలర్లు, వైసీపీ నాయకులు ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బివి జయ నాగేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. కర్నూలు జిల్లా ఎమ్మిగనూరులో వైసీపీకి భారీ షాక్ తగిలింది. ఎమ్మిగనూరు మండలం పార్లపల్లి గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, అయన సోదరుడు గ్రామ సర్పంచ్ సత్యనారాయణ రెడ్డిలతో పాటు వారి అనుచరులు దాదాపు 500 మందికిపైగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి సమక్షంలో టీడీపీలో చేరారు. వీరికి ఎమ్మెల్యే పార్టీ కండువా వేసి సాధారణంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలతో పాటు, సంక్షేమ కార్యక్రమాలను చూసి పార్టీలోకి చేరుతున్నారని తెలిపారు. గత వైసిపి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా చేతులు ఎత్తేసిందన్నారు. దీంతో ప్రజలు వైసిపికి 11 సీట్లకే పరిమితం చేశారని విమర్శించారు. మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ, ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ల నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి దిశగా ముందుకు పోతుందన్నారు. గ్రామాల అభివృద్ధి, సాగునీరు తాగునీరు అందించేందుకు కూటమి ప్రభుత్వం ముందుకు పోతుందన్నారు. పార్టీలో చేరిన వారు అందరూ కలిసిమెలిసి పార్టీలో పని చేయాలని సూచించారు. పార్లపల్లి, గువ్వల దొడ్డి గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. ప్రతి గ్రామంలో కూటమి ప్రభుత్వం జెండా ఎగురవేయాలని, ఇందుకు ప్రతి ఒక్కరు సైనికుల్లా పనిచేయాలని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కడిమెట్ల వీరుపాక్షి రెడ్డి, రాఘవ్వేంద్రరెడ్డి, గువ్వలదొడ్డి సుజాత,టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి ఆదేశాలతో స్కీమ్ వద్ద చిల్లచెట్లు తొలగింపు:ఐటీడీపీ కరిముల్లా

**మణికేశ్వరం, నవంబర్ 28 (నవభూమి)** అద్దంకి మండలం మణికేశ్వరం గ్రామంలోని (గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుధ్య విభాగం) స్కీమ్ వద్ద చిల్ల చెట్లను తెదేపా నేతలు ప్రొక్లయిన్ తో తొలగించారు. అలాగే ప్రజల రాకపోకలకు ఇబ్బంది లేకుండా దారి వెంబడి చెట్లను కూడా తొలగించారు. గతంలో ఫిల్టర్ ట్యాంకులు చుట్టూ చెట్లు ఉండటం వలన ఆకులు పడి నీటి తొట్లు అపరిశుభ్రంగా ఉండేవని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ గారి ఆదేశాలతో చిల్లచెట్ల తొలగింపు కార్యక్రమం చేపట్టడం జరిగిందని నియోజకవర్గ ఐటిడిపి అధ్యక్షులు షేక్ కరిముల్లా తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు అశోక్, మౌలాలి, ఆదినారాయణ,అబ్దుల్లా, కృష్ణ,తదితరులు పాల్గొన్నారు.



## మాడుగులలో పల్లెవనానికి ఏర్పాట్లు: ఎండిఓ



**మాడుగుల నవంబర్ 28 నవభూమి** మండల కేంద్రం మాడుగుల లో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో పల్లెవనం కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నట్లు ఎండిఓ కె.అప్పారావు అన్నారు.గురువారం పల్లెవనం ఏర్పాట్లు కోసం, ప్రోక్లెన్ సహాయం తో పిచ్చి మొక్కలను తొలగించారు.అనంతరం ఒక ఎకరా స్థలం లో జామ , కొబ్బరి వగైరా ఇలా 5 రకాల మొక్కలను సర్పంచ్ సహకారం తో నాటి , వాటిని సంరక్షించేందుకు ఉపాధి హామీ పథకం నుండి ప్రతిపాదించినట్లు ఎండిఓ తెలిపారు.

## మహాత్మా జ్యోతిరావు పూలే స్థానం చిరస్థాయిగా నిలిచి ఉంటుంది

### నెల్లూరు జిల్లా కలెక్టర్ ఒ ఆనంద్



**నెల్లూరు,నవంబర్ 28,(నవభూమి):**:భారతదేశ సామాజిక ఉద్యమ చరిత్రలో మహాత్మా జ్యోతిరావు పూలే స్థానం చిరస్థాయిగా నిలిచి ఉంటుందని జిల్లా కలెక్టర్ ఒ.ఆనంద్ అన్నారు. గురువారం ఉదయం కలెక్టరేట్‌లో జ్యోతిరావుపూలే వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి కలెక్టర్ పుష్పాంజలి ఘటించి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దేశంలో బడుగు,బలహీన వర్గాల హక్కుల సాధనకు, బాలికా విద్య కోసం అలుపెరగని పోరాటం చేసిన గొప్ప సంఘ సంస్కర్త పూలే అని కొనియాడారు. ప్రతిఒక్కరూ కూడా పూలే అడుగుజాడల్లో పయనిస్తూ ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కె కార్తీక్, డిఆర్‌వో ఉదయభాస్కర్‌రావు,కలెక్టరేట్ ఎవో విజయకుమార్,జిల్లా బీసీ సంక్షేమ అధికారి ప్రసూన,కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### రీ సర్వే గ్రామసభల దరఖాస్తులపై

# ప్రత్యేక దృష్టి సారించండి

◆ రెవెన్యూ అధికారుల కాన్ఫరెన్స్‌లో జాయింట్ కలెక్టర్

**నెల్లూరు,నవంబర్ 28,(నవభూమి):**:రీసర్వే గ్రామసభల్లో వచ్చిన దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించాలని జాయింట్ కలెక్టర్ కార్తీక్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు.గురువారం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో నెల్లూరు, ఆత్మకూరు రెవెన్యూ డివిజన్ పరిధిలోని తహశీల్దార్లు,సర్వేయర్లతో జేసీ సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ రీసర్వేలో రైతుల పేర్లు తప్పుగా నమోదు కావడం, విస్తీర్ణం తేడా రావడం వంటి పలు రీ సర్వే సమస్యల పరిష్కారానికి ప్రత్యేకంగా నిర్వహించిన గ్రామసభల్లో వచ్చిన అర్జీలు, గిరిజన సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేకంగా నిర్వహించిన ప్రజాసమస్యల పరిష్కార వేదికలో వచ్చిన అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దృష్టిపెట్టాలన్నారు. ఎఫ్ ల్కెన్ సర్వే, పట్టా సబ్ డివిజన్ దరఖాస్తులు సర్వేయర్ లాగిన్‌లో పెండింగ్ ఉండకూడదన్నారు. చెరువుల ఆక్రమణల వివరాలను సేకరించి ఆక్రమణల తొలగింపునకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వాటర్ ట్యాక్స్ వసూలు చేయాలన్నారు. ప్రతిరోజూ కూడా రెవెన్యూ డివిజనల్ అధికారులు మండల స్థాయిలో పెండింగ్ అంశాలపై సమీక్ష చేయాలన్నారు.అలాగే ప్రతి సోమవారం నిర్వహించే ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో అర్జీల పరిష్కారంపై దృష్టిపెట్టాలన్నారు. అన్ని అర్జీలను నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీల పరిష్కారంలో సాంకేతికంగా ఎదురయ్యే సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు.రెవెన్యూ అధికారులందరూ బాధ్యతాయుతంగా పనిచేసి భూసమస్యల పరిష్కారానికి కృషిచేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో డిఆర్‌వో ఉదయభాస్కర్‌రావు, నెల్లూరు ఆర్డీవో అనూష,ఆత్మకూరు ఆర్డీవో పావని, తహశీల్దార్లు,సర్వేయర్లు పాల్గొన్నారు.





### నూతన ఆర్టీసీ బస్సులను

# ప్రారంభించిన ఎమ్మెల్యే బీవీ





**ఎమ్మిగనూరు, నవంబర్ 28 (నవభూమి):** నూతన ఆర్టిసి బస్సులను రూబెన్ కట్ చేసి ప్రారంభించిన ఎమ్మిగనూరు శాసనసభ్యులు బీవీ జయనాగేశ్వర రెడ్డి మాట్లాడుతూ, గత ప్రభుత్వం ఎమ్మిగనూరు ఆర్టీసీ డిపోకు ఒక బస్సు కాదు ఒక టైరు కూడా తీసుకొచ్చిన పాపాన పోలేదని, కూటమి ప్రభుత్వం వచ్చాక ప్రయాణికులకు ఇబ్బందికరంగా లేకుండా 6 నెలలలో మూడు సార్లు 12 కొత్త ఆర్టీసీ బస్సులను తీసుకొచ్చామని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి గారు అన్నారు. గురువారం ఎమ్మిగనూరు ఆర్టీసీ డిపోలో ఎమ్మిగనూరు - నెల్లూరు (2), తిరుపతి (1), కర్నూలు- గూడూరు (1) 4 కొత్త బస్సులను ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారంగా కూటమి ప్రభుత్వం త్వరలోనే ఆర్టీసీ బస్సులలో మహిళలకు ఉచిత ప్రయాణం ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఆర్టీసీ బస్టాండ్ అభ్యున్నతికి కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డిపో మేనేజర్ అమర్నాథ్, టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ 12.15.863 చెక్కును అందజేసిన ఎమ్మెల్యే గిడ్డి

**అమలాపురం. నవంబర్29.( నవభూమి ప్రతినిధి)** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పి గన్నవరం నియోజకవర్గంలోని అయినవిల్లి. పి గన్నవరం. అంబాజీపేట .మామిడికుదురు. మండలాల కు చెందిన లబ్ధిదారులకు గురువారం పి గన్నవరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చెక్కులను . పి గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ పంపిణీ చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజాసేవ ధ్యేయంగా పనిచేస్తున్న కూటమి ప్రభుత్వం ఎప్పుడు ప్రజల వెంటే ఉంటాదని ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఎప్పుడూ నేను పని చేస్తానని ముఖ్యంగా ప్రజా సమస్యలపై ప్రాధాన్యత ఎక్కువగా నేను చూస్తానని ఏ సమస్య వచ్చినా ప్రజలకు అండగా ఉండేది మా కూటమి ప్రభుత్వం మీ వెంటే ఉంటాదని ప్రజలందరూ ఆరోగ్యంగా సుభిక్షంగా ఉండాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు. జనసేన నాయకులు .కూటమి నాయకులు. నాయకు రాళ్లు. ఆయా గ్రామాల సర్పంచులు. తదితరులు పాల్గొన్నారు.



